# ‘కొడంగల్‌లో చెల్లని రూపాయి కామారెడ్డికి అవసరమా?’




కొడంగల్‌లో చెల్లని రూపాయి కామారెడ్డికి అవసరమా అని కామారెడ్డిలో వెలిసిన ఫ్లెక్సీ

కామారెడ్డి, నవంబర్ 25 : కామారెడ్డి నియోజకవర్గం నుంచి రేవంత్‌రెడ్డి పోటీ చేయనున్న నేపథ్యంలో శనివారం జిల్లా కేంద్రంలో కొడంగల్‌లో చెల్లని రూపాయి కామారెడ్డికి అవసరమా అనే ఫ్లెక్సీలు వెలిశాయి. దీంతో ప్రజలు దీనిపై చర్చించుకుంటున్నారు. గతంలో రేవంత్‌రెడ్డి కొడంగల్ నుంచి పోటీ చేసి ఓడిపోయారని, ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని కామారెడ్డిలో పోటీ చేస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తా, హైవే రోడ్‌లో ఈ ఫ్లెక్సీలు వెలిశాయి. దీంతో ప్రజల్లో మరింత చర్చ జరుగుతుంది. కామారెడ్డికి ఎప్పుడూ రాని వ్యక్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎలా పోటీ చేస్తాడని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కేవలం సీఎం కేసీఆర్‌పై పోటీ చేయడంతో తన ఇమేజ్‌ను పెంచుకోవడానికి తప్ప గెలవాలనే ఉద్దేశం కాదని ప్రజలు అనుకుంటున్నారు. తన సొంత నియోజకవర్గంలోనే గెలవని రేవంత్‌రెడ్డి కామారెడ్డిలో ఎలా గెలుస్తాడని ప్రజలు నవ్వుకుంటున్నారు.

# దళితులకు రవీందర్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

- లేదంటే ఆయన ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకుంటాం
- మోకా మీదికి వస్తే ‘ఏనుగు’ కబ్జాచేసిన భూములను చూపిస్తాం..
- కాంగ్రెస్ అభ్యర్థిని హెచ్చరించిన ఎర్రాపహాడ్ భూ బాధితులు



మాట్లాడుతున్న ఎర్రపహాడ్ దళిత భూ బాధితులు

బాన్సువాడ, నవంబర్ 25: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తమ భూములను ఆక్రమించి, దౌర్జన్యాలకు పాల్పడ్డాడనే విలేకరులతో వెల్లడిస్తే తమతోపాటు తమ కుటుంబ సభ్యులపై కూడా అవమానకర రీతిలో ఏనుగు రవీందర్‌రెడ్డి వ్యాఖ్య లు చేశాడని ఎర్రాపహాడ్ గ్రామానికి చెందిన దళితులు తెలిపారు. దళితులను అవమానించిన ఏనుగు.. క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆయన ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. బాన్సువాడలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూ బాధితులు చిట్యాల సాయన్న, గాదె బాలయ్య, రాజయ్య, దుర్గవ్వ, సంగవ్వ మాట్లాడారు. 602 సర్వే నంబర్‌లో ఉన్న గుట్టను కబ్జా చేసుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. తమతో వస్తే ఆయన కబ్జా చేసిన భూములను చూపిస్తామని అన్నారు. తేదీ కూడా రవీందర్‌రెడ్డినే చెప్పాలని సవాల్ విసిరారు. అప్పుడు శిఖండి ఎవరో తెలుస్తుందని అన్నారు. తమ పేరిట భూములు లేకపోతే పహాణీలు ఎందు కుంటాయని ప్రశ్నించారు. 27 ఎకరాల 19 గుంటల భూమి ఆక్రమణకు గురయ్యిందని రెవెన్యూ అధికారులు, ఆర్డీవోకు పత్రాన్ని ఎందు కురాసి పంపారని, సర్వే చేయాలని అసిస్టెంట్ ల్యాడ్ అండ్ రికార్డ్స్ ఏడీఏకు కలెక్టర్ ఎందుకు ఆదేశించారో చెప్పాలంటూ సంబంధిత పత్రాలను చూపించారు. ఏనుగు రవీందర్‌రెడ్డి అధికార బలంలో తమ పేర్లపై ఉన్న అడంగల్ పహాణితో పాటు ఆన్‌లైన్ నుంచి తొలగించాడని, ప్రశ్నిస్తే పోలీసులతో కొట్టించాడని బాధితులు కన్నీరు పెట్టుకున్నారు. తాము చెప్పిన విషయం తప్ప యితే భార్యా పిల్లలతో కలిసి ఊరినుంచి వెళ్లిపోత మన్నారు. నిజమైతే చెప్పుల దండ మెడలో వేసు కుంటావా అని ఏనుగుకు సవాల్ విసిరారు. మోకా మీదకి పోతే రవీందర్‌రెడ్డి కబ్జా చేసిన భూములను చూపిస్తామన్నారు. ఎప్పుడు వస్తోడో తేదీ, సమయం ఆయనే చెప్పాలన్నారు. సమావే శంలో మాజీ సర్పంచ్ రాజయ్య, గాదెల కిష్టవ్వ, దుర్గవ్వ, రామవ్వ, బాబవ్వ, శ్యాంకుమార్, నవీ న్, కౌసల్య, భూపల్లి బాల్‌రాజవ్వ, సంగవ్వ, సాయమ్మ, చిట్యాల రాములు, నడ్పి గంగవ్వ, పెద్ద సంగవ్వ, గంగమణి, లక్ష్మయ్య, సాయన్న , లక్ష్మి, సిద్దవ్వ, దత్తవ్వ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్, స్పీకర్ పోచారం చిత్రపటాలకు క్షీరాభిషేకం

బాన్సువాడ టౌన్, నవంబర్ 25 : బాన్సువాడలోని చావిడి వద్ద స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతుల ఆధ్వర్యంలో శనివారం సీఎం కేసీఆర్, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి చిత్రపటాలకు శనివారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి మాట్లాడుతూ.. రైతు బంధు నిధులు రైతుల ఖాతాల్లో వేయడానికి ఎన్నికల కమిషన్ నుంచి అనుమతి లభించిందని అన్నారు. మున్సిపల్ చైర్మన్ గంగాధర్, సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ షేక్ జుబేర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, రాజు, నర్సగొండ, రాజాగౌడ్, కౌన్సిలర్లు వెంకటేశ్, రవీందర్ రెడ్డి, లింగమేశ్వర్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.




సీఎం కేసీఆర్, స్పీకర్ పోచారం చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు

# ఘనంగా డోలోత్సవం

- వైభవంగా కొనసాగుతున్న నింబాచల బ్రహ్మోత్సవాలు



భీమ్‌గల్, నవంబర్ 25 : మండలంలోని లింబాద్రి గుట్టపై శ్రీలక్ష్మీ నృసింహుని బ్రహ్మో త్సవాలను అంగరంగ వైభవంగా కొనసాగు తున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి సీతానగరిపై డోలోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దసం ఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారి ఆలయానికి పశ్చిమ వైపున ఉన్న జోడులింగ ముల మార్గమునకు వెళ్లే దారిలో ఉన్న సీతా నగరంలోని నాలుగు స్తంభాల రాతి మండపంలో డోల సేవ నిర్వహించారు.

**నేడు స్వామివారి రథోత్సవం (జాతర)**

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహాలు ఊరేగించే రథాన్ని అందంగా అలంకరిస్తున్నారు.

## ప్రధాని ఎన్నికల ప్రచారం.. విమర్శలకే పరిమితం



మాట్లాడుతున్న ప్రధాని మోదీ

కామారెడ్డి, నవంబర్ 25 : కామారెడ్డిలో శనివారం ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రధాని మోదీ కేవలం విమర్శలకే పరిమితమయ్యారు. పదేండ్లు కేంద్రం లో అధికారంలో ఉండి ప్రజలకు మేలు చేయని మోదీ.. బీఆర్ఎస్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు. ఇప్పుడు ఎన్నికల్లో లబ్ధి కోసమే వర్గీకరణ అంశాన్ని మోదీ సభలో ప్రస్తావించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# మరోసారి ఆశీర్వదించి గెలిపించండి



గుండూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్ షిండే

నిజాంసాగర్, నవంబర్ 25: మరోసారి ఆశీర్వదించి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని హన్మంత్‌షిండే కోరారు. జుక్కల్ మండలంలోని గుండూర్ గ్రామంలో శనివారం నిర్వ హించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొ ని మాట్లాడారు. పదేండ్ల కాలంలో జుక్కల్ మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశానని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ వారు ఇతర ప్రాతాల వారికి టికెట్ ఇచ్చారని, వారికి ఈ ప్రాంతంపై అవగాహన ఉండదని, ఎలా అభి వృద్ధి చేస్తారని ప్రశ్నించారు. మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేయిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు నీలూ పటేల్, మాధవ్‌రావు దేశాయ్, సాయాగౌడ్, బొల్లి గంగాధర్, శివా నంద్, భానూగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన నోడల్ అధికారి



వివరాలు తెలుసుకుంటున్న జిల్లా నోడల్ అధికారి రఘువీర్

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 25: ఎల్లా రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచే సిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా నోడల్ అధికారి రఘువీర్ శనివారం పరిశీలించారు. ఆయా మండలాల నుంచి వచ్చిన ఓపీవోలకు మండలాల వారీగా పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఓపీవోలకు అనుకూలంగా ఉండ డానికి శనివారం స్పెషల్ పోస్టల్‌బ్యాలెట్ కౌంటర్‌ను ఒకరోజు కోసం తాత్కాలికంగా ఏర్పాటుచేసినట్లు చెప్పారు. 26, 27, 28, 29 తేదీల్లో రిటర్నింగ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో ఓటు వేయవచ్చన్నారు. ఆయనతోపాటు ఎన్నికల నాయబ్ తసహీల్దార్ రాజేశ్వర్, జూని యర్ అసిస్టెంట్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌కు ఎమ్మార్పీఎస్ నాయకుల మద్దతు

నిజాంసాగర్, నవంబర్ 25: జుక్కల్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించారు. క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ రాజేశ్వర్‌ను ఆయన నివాసంలో శనివారం కలి శారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. అనంతరం మాట్లా డుతూ.. అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై బీఆర్ఎస్ అభ్యర్థి మద్దతు తెలుపుతున్నామని అన్నారు.



రాజేశ్వర్‌ను సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

# ఓపీవోలకు ఎన్నికలపై ఒక రోజు శిక్షణ

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 25: ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదర్ పోలింగ్ ఆఫీసర్ (ఓపీవో)లకు శనివారం ఒకరోజు శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఎన్నికల నాయ బ్ తహసీల్దార్ రాజేశ్వర్ తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవ ర్గంలోని ఆయా మండలాల్లో ఎన్నికల విధులు నిర్వహించే ఓపీవోలు 350 మందికి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు, మరో 250 మందికి మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు శిక్షణ ఇచ్చామన్నారు. 30వ తేదీన జరు గనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓపీవోలు నిర్వహించే విధులపై మాస్టర్ ట్రైనర్లు అవగాహన కల్పించారని తెలిపారు.